# ఆదికాండము 42 వ అధ్యాయము

## యోసేపు అన్నలను ధాన్యము కొనుగోలు చేయుటకు పంపిన యాకోబు

ధాన్యము ఐగుప్తులో నున్నదని యాకోబు తెలిసికొనినప్పుడు -మీరేల ఒకరి ముఖము ఒకరు చూచుచున్నారని తనకుమారులతో
అనెను. 2 మరియు అతడు- చూడుడి, ఐగుప్తులో ధాన్యమున్నదని వింటిని, మనము చావక బ్రదుకునట్లు మీరు అక్కడికి వెళ్లి మన
కొరకు అక్కడనుండి ధాన్యము కొనుక్కొని రండని చెప్పగా 3 యోసేపు పదిమంది అన్నలు ఐగుప్తులో ధాన్యము కొనబోయిరి.
4 అయినను-ఇతనికి హాని సంభవించునేమో అని యాకోబు యోసేపు తమ్ముడగు బెన్యామీనును అతని అన్నలతో పంపినవాడు కాడు.
కరవు కనాను దేశములో ఉండెను గనుక ధాన్యము కొనవచ్చిన వారితో కూడ ఇశ్రాయేలు కుమారులును వచ్చిరి. 5 అప్పుడు యోసేపు
ఆ దేశమంతటిమీద అధికారియై యుండెను. 6 అతడే ఆ దేశప్రజలందరికిని ధాన్యమమ్మకము చేయువాడు గనుక యోసేపు
సహోదరులు వచ్చి ముఖములు నేలను మోపి అతనికి వందనము చేసిరి.

**Chapter 42 :*****Jacob sends ten sons to buy corn.*** 42:1 Now when Jacob saw that there was corn in Egypt,
Jacob said unto his sons, Why do ye look one upon another? 42:2 And he said, Behold, I have heard that there is corn in Egypt:
get you down thither, and buy for us from thence; that we may live, and not die. 42:3 And Joseph's ten brethren went down to
buy corn in Egypt. 42:4 But Benjamin, Joseph's brother, Jacob sent not with his brethren; for he said, Lest peradventure mischief
befall him. 42:5 And the sons of Israel came to buy *corn* among those that came: for the famine was in the land of Canaan. 42:6
And Joseph *was* the governor over the land, *and* he *it was* that sold to all the people of the land: and Joseph's brethren came, and
bowed down themselves before him *with* their faces to the earth.

## యోసేపు తన సహోదరులను గురుతుపట్టి వ్యవహరించిన తీరు

7 యోసేపు తన సహోదరులను చూచి వారిని గురుతుపట్టి వారికి అన్యునివలె కనబడి వారితో కఠినముగా మాటలాడి-
మీరెక్కడినుండి వచ్చితిరని అడిగెను. అందుకువారు- ఆహారము కొనుటకు కనాను దేశమునుండ వచ్చితిమనిరి. 8 యోసేపు తన
సహోదరులను గురుతు పట్టెను గాని వారతని గురుతు పట్టలేదు. 9 యోసేపు వారిని గూర్చి తాను కనిన కలలు జ్ఞాపకము చేసికొని-
మీరు వేగులవారు, ఈదేశము గుట్టు తెలిసికొనవచ్చితిరని వారితో ననగా 10 వారు-లేదు ప్రభువా, నీ దాసులమైన మేము ఆహారము
కొనుటకే వచ్చితిమి; 11 మేమందరము ఒక్క మనుష్యుని కుమారులము; మేము యథార్థవంతులమేగాని నీ దాసులమైన మేము వేగుల
వారము కామని అతనితో చెప్పిరి. 12 అయితే అతడు-లేదు, ఈ దేశము గుట్టు తెలిసికొనుటకై వచ్చితిరని వారితో అనెను.
13 అందుకు వారు- నీ దాసులమైన మేము పండ్రెండుమంది సహోదరులము; ఇదిగో కనిష్ఠుడు నేడు మా తండ్రియొద్ద ఉన్నాడు;
14 ఒకడు లేడు అని ఉత్తరమిచ్చిరి। అయితే యోసేపు-మీరు వేగులవారని నేను మీతో చెప్పిన మాట నిజమే. 15 దీనివలన మీ
నిజము తెలియబడును; ఫరో జీవము తోడు, మీ తమ్ముడు ఇక్కడికి వచ్చితేనేగాని మీరిక్కడనుండి వెళ్లకూడదు. 16 మీ తమ్ముని
తీసికొని వచ్చుటకు మీలో ఒకని పంపుడి; అయితే మీరు బంధింపబడియుందురు. అట్లు మీలో సత్యమున్నదో లేదో మీ మాటలు
శోధింపబడును; లేనియెడల ఫరో జీవముతోడు, మీరు వేగులవారని చెప్పి 17 వారిని మూడు దినములు చెరసాలలో వేయించెను.
18 మూడవ దినమున యోసేపు వారిని చూచి- నేను దేవునికి భయపడువాడను; మీరు బ్రదుకునట్లు దీని చేయుడి. 19 మీరు
యథార్థవంతులైతిరా మీ సహోదరులలో ఒకడు ఈ చెరసాలలో బంధింపబడవలెను; మీరు వెళ్లి మీ కుటుంబముల కరువు తీరుటకు
ధాన్యము తీసికొని పోవుడి. 20 మీ తమ్ముని నాయొద్దకు తీసికొనిరండి; అట్లు మీ మాటలు సత్యమైనట్టు కనబడును గనుక మీరు
చావరని చెప్పెను. వారట్లు చేసిరి.

***Joseph's treatment of his brethren.*** 42:7 And Joseph saw his brethren, and he knew them, but made himself strange
unto them, and spake roughly unto them; and he said unto them, Whence come ye? And they said, From the land of Canaan to
buy food. 42:8 And Joseph knew his brethren, but they knew not him. 42:9 And Joseph remembered the dreams which he
dreamed of them, and said unto them, Ye *are* spies; to see the nakedness of the land ye are come. 42:10 And they said unto him,
Nay, my lord, but to buy food are thy servants come. 42:11 We *are* all one man's sons; we *are* true *men,* thy servants are no
spies. 42:12 And he said unto them, Nay, but to see the nakedness of the land ye are come. 42:13 And they said, Thy servants *are*
twelve brethren, the sons of one man in the land of Canaan; and, behold, the youngest *is* this day with our father, and one *is* not.
42:14 And Joseph said unto them, That *is it* that I spake unto you, saying, Ye *are* spies: 42:15 Hereby ye shall be proved: By the
life of Pharaoh ye shall not go forth hence, except your youngest brother come hither. 42:16 Send one of you, and let him fetch
your brother, and ye shall be kept in prison, that your words may be proved, whether *there be any* truth in you: or else by the life
of Pharaoh surely ye *are* spies. 42:17 And he put them all together into ward three days. 42:18 And Joseph said unto them the
third day, This do, and live; *for* I fear God: 42:19 If ye *be* true *men,* let one of your brethren be bound in the house of your prison:

go ye, carry corn for the famine of your houses: 42:20 But bring your youngest brother unto me; so shall your words be verified, and ye shall not die. And they did so.

## సహోదరుల పశ్చాత్తాపము- షిమ్యోను బంధింపబడుట

21 అప్పుడు వారు-నిశ్చయముగా మన సహోదరుని యెడల మనము చేసిన అపరాధమునకు శిక్షపొందుచున్నాము. అతడు మనలను బతిమాలుకొనినప్పుడు మనము అతని వేదన చూచియు వినకపోతిమి;అందువలన ఈ వేదన మనకు వచ్చెనని ఒకనితో ఒకడు మాటలాడుకొనిరి. 22 మరియు రూబేను - ఈ చిన్నవానియెడల పాపము చేయకుడని నేను మీతో చెప్పలేదా? అయినను మీరు వినరైతిరి గనుక అతని రక్తాపరాధము మనమీద మోపబడుచున్నదని వారి కుత్తరమిచ్చెను . 23 అయితే ద్విభాషి వారి మధ్యనుండెను గనుక తనమాట యోసేపు గ్రహించెనని వారు తెలిసికొనలేదు. 24 అతడు వారియొద్దనుండి అవతలకుపోయి యేడ్చి, మరల వారి యొద్దకు వచ్చి వారితో మాటలాడి, వారిలో షిమ్యోనును పట్టుకొని వారి కన్నుల ఎదుట అతని బంధించెను.

***Their remorse, Simeon detained.*** 42:21 And they said one to another, We *are* verily guilty concerning our brother, in that we saw the anguish of his soul, when he besought us, and we would not hear; therefore is this distress come upon us. 42:22 And Reuben answered them, saying, Spake I not unto you, saying, Do not sin against the child; and ye would not hear? therefore, behold, also his blood is required. 42:23 And they knew not that Joseph understood *them;* for he spake unto them by an interpreter. 42:24 And he turned himself about from them, and wept; and returned to them again, and communed with them, and took from them Simeon, and bound him before their eyes.

## యోసేపు తన సహోదరుల యెడల జరిగించిన విధానము

25 మరియు యోసేపు వారి గోనెలను ధాన్యముతో నింపుట కును, ఎవరి రూకలు వారి గోనెలో తిరిగి ఉంచుటకును, ప్రయాణము కొరకు భోజనపదార్థములు వారికిచ్చుటకును ఆజ్ఞ ఇచ్చెను. అతడు వారియెడల నిట్లు జరిగించెను. 26 వారు తాముకొనిన ధాన్యమును తమ గాడిదలమీద ఎక్కించుకొని అక్కడనుండి వెళ్లిపోయిరి. 27 అయితే వారు దిగిన చోట ఒకడు తన గాడిదకు మేతపెట్టుటకై తన గోనె విప్పినప్పుడు అతని రూకలు కనబడెను, అవి అతని గోనెమూతిలో ఉండెను. 28 అప్పుడతడు-నా రూకలు తిరిగి యిచ్చివేసినారు. ఇదిగో ఇవి నా గోనెలోనే ఉన్నవని తన సహోదరులతో చెప్పెను. అంతట వారు గుండె చెదిరిపోయినవారై జడిసి-ఇదేమిటి? దేవుడు వ నకిట్లు చేసెనని ఒకనితో ఒకడు చెప్పుకొనిరి.

***The rest return with corn.*** 42:25 Then Joseph commanded to fill their sacks with corn, and to restore every man's money into his sack, and to give them provision for the way: and thus did he unto them. 42:26 And they laded their asses with the corn, and departed thence. 42:27 And as one of them opened his sack to give his ass provender in the inn, he espied his money; for, behold, it *was* in his sack's mouth. 42:28 And he said unto his brethren, My money is restored; and, lo, *it is* even in my sack: and their heart failed *them,* and they were afraid, saying one to another, What *is* this *that* God hath done unto us?

## బెన్యామీనును పంపుటకు నిరాకరించిన తండ్రి యాకోబు

29 వారు కనాను దేశమందున్న తమ తండ్రియైన యాకోబునొద్దకు వచ్చి తమకు సంభవించినది యావత్తును అతనికి తెలియ చేసిరి. 30 ఎట్లనగా- ఆ దేశమునకు ప్రభువైనవాడు మాతో కఠినముగా మాటలాడి, మేము ఆ దేశమును వేగుచూడ వచ్చినవారమని అనుకొనెను. 31 అప్పుడు-మేము యథార్థవంతులము, వేగులవారము కాము. 32 పండ్రెండుమంది సహోదరులము, ఒక్క తండ్రి కుమారులము, ఒకడు లేడు, మా తమ్ముడు నేడు కనాను దేశమందు మా తండ్రియొద్ద ఉన్నాడని అతనితో చెప్పితిమి. 33 అందుకు ఆ దేశపు ప్రభువు మమ్మును చూచి-మీరు యథార్థవంతులని దీనివలన నేను తెలిసికొందును. మీ సహోదరులలో ఒకనిని నాయొద్ద విడిచిపెట్టి మీ కుటుంబములకు కరవు తీరునట్లు ధాన్యము తీసికొనిపోయి, 34 నా యొద్దకు ఆ చిన్నవాని తోడుకొనిరండి. అప్పుడు మీరు యథార్థవంతులేగాని వేగులవారు కారని నేను తెలిసికొని మీ సహోదరుని మీకప్పగించెదను; అప్పుడు మీరు ఈ దేశమందు వ్యాపారము చేసికొనవచ్చునని చెప్పెననిరి. 35 వారు తమ గోనెలను కుమ్మరించినప్పుడు ఎవరిరూకల మూట వారి గోనెలో ఉండెను. వారును వారి తండ్రియు ఆ రూకల మూటలు చూచి భయపడిరి. 36 అప్పుడు వారి తండ్రియైన యాకోబు వారిని చూచి- మీరు నన్ను పుత్రహీనునిగా చేయుచున్నారు; యోసేపు లేడు; షిమ్యోను లేడు; మీరు బెన్యామీనును కూడ తీసికొనపోవుదురు; ఇవన్నియు నాకు ప్రతి కూలముగా ఉన్నవని వారితో చెప్పెను. 37 అందుకు రూబేను-నేనతని నీయొద్దకు తీసికొని రానియెడల నా యిద్దరు కుమారులను నీవు చంపవచ్చును; అతని నా చేతికప్పగించుము, అతని మరల నీయొద్దకు తీసికొని వచ్చి అప్పగించెదనని తన తండ్రితో చెప్పెను. అయితే 38అతడు-నాకుమారుని మీతో వెళ్ళనియ్యను;ఇతని అన్న చనిపోయెను,ఇతడు మాత్రమే మిగిలియున్నాడు.మీరుపోవుమార్గమున ఇతనికి

హాని సంభవించిన యెడల నెరసిన వెంట్రుకలు గలనన్ను మృతులలోకములోనికి దుఃఖముతో దిగిపోవునట్లు చేయుదురని చెప్పెను.

***Jacob refuses to send Benjamin to Egypt.*** 42:29 And they came unto Jacob their father unto the land of Canaan, and told him all that befell unto them; saying, 42:30 The man, *who is* the lord of the land, spake roughly to us, and took us for spies of the country. 42:31 And we said unto him, We *are* true *men;* we are no spies: 42:32 We *be* twelve brethren, sons of our father; one *is* not, and the youngest *is* this day with our father in the land of Canaan. 42:33 And the man, the lord of the country, said unto us, Hereby shall I know that ye *are* true *men;* leave one of your brethren *here* with me, and take *food for* the famine of your households, and be gone: 42:34 And bring your youngest brother unto me: then shall I know that ye *are* no spies, but *that* ye *are* true *men: so* will I deliver you your brother, and ye shall traffick in the land. 42:35 And it came to pass as they emptied their sacks, that, behold, every man's bundle of money *was* in his sack: and when *both* they and their father saw the bundles of money, they were afraid. 42:36 And Jacob their father said unto them, Me have ye bereaved *of my children:* Joseph *is* not, and Simeon *is* not, and ye will take Benjamin *away:* all these things are against me. 42:37 And Reuben spake unto his father, saying, Slay my two sons, if I bring him not to thee: deliver him into my hand, and I will bring him to thee again. 42:38 And he said, My son shall not go down with you; for his brother is dead, and he is left alone: if mischief befall him by the way in the which ye go, then shall ye bring down my gray hairs with sorrow to the grave.